క్లుప్తంగా

దుస్తుల పంపిణీ

చిన్నంబావి: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్మికుల పాత్ర ఎనలేనిదని మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆయన చిన్నంబావి, పెద్దదగడ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుల దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వెంకటస్వామి, గంగన్న, బాలకృష్ణ, శ్రీనివాసులు, కృష్ణయ్య, బాలస్వామి, తిరుపతయ్య పాల్గొన్నారు.

కరాటే పోటీలకు ఆత్మకూర్ విద్యార్థి



ఆత్మకూర్: వనపర్తిలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో ఆత్మకూరు విద్యార్థి అరవింద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, ఎస్‌జీఎఫ్ పోలమణి వనపర్తి జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా కోశాధికారి అబ్దుల్‌నబీ, విజయ కుమార్, శేఖర్, శివ, సురేదర్, రాము, శ్రీనివాసులు, మహేష్, నవాజ్, డేవిడ్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో పెబ్బేరు పట్టణంలోని సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ నుంచి విద్యార్థులు విశ్వనాథ్, ట్వింకిల్‌రెడ్డి, పవన్, జోషిక, భవిత, మేఘన పాల్గొని ప్రతిభ కనభరిచి ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బోలమోని కుమార్, జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌నబీ అభినందించారు.

వాలీబాల్ జోనల్ స్థాయికి ఎస్సీ హాస్టల్ విద్యార్థులు



కొత్తకోట రూరల్: మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో అండర్ 14 వాలీబాల్ క్రీడల విభాగంలో కొత్తకోట ఎస్సీ బాలుర హస్టర్ విద్యార్థులు భాను, గణేష్, రాము అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హాస్టల్ వార్డెన్ సతీష్‌కుమార్ తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో వనపర్తి విద్యార్థులను ఓడించి మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ సంతోష్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్ విజేతలను అభినందించారు.

బంద్ ఫర్ జస్టిస్‌కు ఏఐవైఎఫ్ మద్దతు

అమరచింత: ఈ నెల 18న చేపట్టనున్న బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని, బంద్‌లో పాల్గొని బీసీ రిజర్వేషన్ అమలుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుతుబ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించి ఉంటే హైకోర్టు రిజర్వేషన్ బిల్లును కొట్టేసేది కాదన్నారు. శనివారం జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వనపర్తి విద్యావిభాగం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్‌యాదవ్ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అగ్రకులాల నాటకాలు బయటపడ్డాయని, ప్రభుత్వం వేసిన కేసు సుప్రీంకోర్టు కొట్టేసిందన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌పాషా, కొత్తగొళ్ల శంకర్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

వనపర్తిటౌన్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని 18న రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బంద్ ఫర్ జస్టిస్‌కు మద్దతు ఇస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ తెలిపారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అరవింద్‌నాయుడు నేతృత్వంలోని బీసీ బృందం గురువారం బీజేపీ కార్యాలయంలో ఆయన కలిశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బి.కుమార్, దాసరాజు ప్రవీణ్, ముకుంద నాయుడు, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి మించి వైద్యం చేయొద్దు



గోపాల్‌పేటలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు

గోపాల్‌పేట: ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స చేసేటప్పుడు వారి పరిమితుల్లోనే సేవలు అందించాలని, పరిమితికి మించి వైద్యం చేయొద్దని డీఎంహెచ్‌ఓ డా. శ్రీనివాసులు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో మండలంలోని ఆర్‌ఎంపీతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రైవేటు వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని యాంటిబయాటిక్స్ మందుల వినియోగం తగ్గించి, అవసరమైన సందర్భాల్లో మాత్రమే వాడాలన్నారు. క్లినిక్‌ల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో మాత్రమే నిర్వీర్యం చేయాలని, జనావాస ప్రాంతాల్లో పారవేయొద్దని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎన్‌సీడీ బృందం తరఫున డాక్టర్ చాంద్‌పాషా మాట్లాడుతూ హృదయ ఆపద సమయంలో ప్రాణ రక్షణకు ఉపయోగపడే సీపీఆర్ పద్ధతిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డెమో లక్ష్మీదేవి, నర్సింగరావు, అశోక్‌కుమార్, రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండల కేంద్రంలోని జీవీకే ఈఎంఆర్‌ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడి విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితులను ప్రాణాపాయం నుంచి తప్పించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బుద్వేష్, భార్గవి, 108 వనపర్తి జిల్లా మేనేజర్ మెహబూబ్, సిబ్బంది భాస్కర్, యోగేశ్వర్, జెడ్పీహెచ్‌ఎస్ హెడ్ మాస్టర్ శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి

వీపనగండ్ల: అత్యవసర సమయాల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అంబులెన్స్ ఏర్పాటు చేసిందని, అందులో పనిచేస్తున్న సిబ్బంది వసతులను సరిచూసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ మహబూబ్‌పాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబులెన్స్‌లో సమకూర్చిన పరికరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో టీఎంటీ సాయికుమార్, పైలెట్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

ఆత్మకూర్: అత్యవసర పరిస్థితుల్లో గుండె నొప్పికి గురైన వ్యక్తికి సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడొచ్చని తిప్పడంపల్లి పీహెచ్‌సీ డాక్టర్ ఫయాజ్ అహ్మద్ అన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వసంత, ఎంఈఓ బాలరాజు, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



పెబ్బేరులో మాట్లాడుతున్న ఎంపీడీఓ రోజారెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు సూచించారు. గురువారం జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

- ఖిల్లాఘనపురం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీడీఓ సునీత, ఎంఈఓ జయశంకర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి నరేష్ ఆధ్వర్యంలో మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి, సూపరింటెండెంట్ మధుసూదన్, వైద్య సిబ్బంది నర్సింహులు పాల్గొన్నారు.
- గోపాల్‌పేట ఎంపీడీఓ కార్యాలయంలో బాలల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం బాలబాలికల సంరక్షణ కమిటీకి సంబంధించి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా సోషల్‌వర్కర్ లక్ష్మి, ఎస్‌ఐ నరేష్‌కుమార్, ఎంపీడీఓ భవాని, మెడికల్ ఆఫీసర్ చాంద్‌పాషా, సెక్రటరీ బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.
- పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌డీఎస్) వనపర్తి సోషల్ మొబిలైజర్ ముబీన్ ఆధ్వర్యంలో మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించి నూతన కమిటీని నియమించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారెడ్డి, ఎస్‌ఐ దివ్య, ఎంఈఓ జయరాములు, మండల వైద్య అధికారి ప్రవళిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

భూములు ఇచ్చాం.. పరిహారం ఇవ్వండి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రం శివారులో ఉన్న గణపసముద్రం రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చామని, తమకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. గురువారం ఖిల్లాఘనపురం నూతన మార్కెట్‌లో భూములు ఇచ్చిన రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ గోడును వెల్లబోసుకున్నారు. రిజర్వాయర్ కోసం తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చామని, అవార్డు అయి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు తమకు పరిహారం డబ్బులు అందలేదని వాపోయారు. మండల కేంద్రంలోని యూనియన్‌బ్యాంక్ వారు భూమిపై తీసుకున్న పంట రుణాలు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని త్వరగా తమకు పరిహారం డబ్బులు వచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

కేపీఎస్ కరస్పాండెంట్‌కు పురస్కారం



కొత్తకోట: డా.ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని లీడ్ ఇండియా 2047–విశ్వగురు భారత్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట ప్యూపిల్స్ కరస్పాండెంట్ రాజవర్ధన్‌రెడ్డికి ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. విద్యా రంగంలో 40 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తూ, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విలువల ఆధారిత విద్యను ప్రోత్సహించడంలో ఆయన విశేష కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎద్దుల కృష్ణవేణి, డైరెక్టర్ ఎద్దుల చంద్రహాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కరస్పాండెంట్ రాజవర్ధన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

వనపర్తిటౌన్: యవ్వనంలో అడుపెడుతున్న బాలికలు మంచి, చెడు స్పర్శలను గుర్తించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కల్పించారు.

కంటి వైద్య శిబిరం

వీపనగండ్ల: మండల కేంద్రంలో గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీసాయి నేత్రాలయ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పలువురు కంటి పరీక్షలు చేయించుకున్నారు.

సభ్యత్వ నమోదు

అమరచింత/ఆత్మకూర్: పీఎస్‌హెచ్‌ఎంఎ ఆధ్వర్యంలో అమరచింత, ఆత్మకూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పావనం చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను పీఎస్ హెచ్ఎంలకు అప్పగించడం హర్షణీయమన్నారు. ఈమేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రీన్ బ్యాడ్జీలను ధరించి రాష్ట్ర విద్యాశాఖకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మన్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేతన చెల్లింపులో కాలయాపన తగదు

వనపర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సూపర్‌వైజర్ల వేతన చెల్లింపులో విచారణ పేరుతో జాప్యం సరికాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. గురువారం ఆయన కార్మికులతో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 పడకల సామర్థ్యం గల ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం 143 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తుండడంతో వారిపై అదనపు పనిభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంధం శ్రీను, నరసింహ, నరేందర్, మోహన్, పవన్, రాము, దర్గాస్వామి, కుమార్, రాజశేఖర్, జలాల్, షాబాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ టెక్నాలజీపై ఉపాధ్యాయులకు శిక్షణ

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యలో డిజిటల్ టెక్నాలజీపై ఉపాధాయులకు నిర్వహిస్తున్న శిక్షణ నాల్గో రోజు గురువారం ఫిజిక్స్ సబ్జెక్టుపై కొనసాగినట్లు కాంప్లెక్స్ హెచ్‌ఎం నాగలీల తెలిపారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యలో డిజిటల్ టెక్నాలజీ పాత్ర, ఏఐ బోధన, కోడింగ్, ఇతర సాంకేతికతపై ఆర్పీలు అవగాహన కల్పించారు. ఆర్పీలు ఆనంద్‌గౌడ్, నర్సింహ, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వనపర్తి విద్యార్థికి పతకం



వనపర్తిటౌన్: పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థిని షాజహాన్‌బేగం బీఎస్సీ(బీజెడ్సీ) విభాగంలో 94.72 శాతం మార్కులు సాధించడంతో గురువారం పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సంలో గవర్నర్ జిష్ణుదేవవర్మ చేతుల మీదుగా స్వర్ణపతకం అందుకుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

గురుకులాల్లో ఖాళీలు: దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి: జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న 81 సీట్లు భర్తీ చేస్తున్నామని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మదనాపురం, వీపనగండ్ల మండలాల్లోని బాలుర పాఠశాలలు, బాలికలకు సంబంధించి కొత్తకోట, గోపాల్‌పేట, పెద్దమందడి మండలాల్లోని పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. మిగిలిన ఖాళీల భర్తీ కోసం టీజీ సీఈటీ ప్రవేశ పరీక్షలు అర్హత పొందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ఇంకా ఖాళీలు ఉంటే డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు.

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్‌లో..

అర్హత గల విద్యార్థులు అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌లో సంప్రదించి ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టీజీ సీఈటీ సెట్ హాల్ టికెట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు వెంట జతపరిచి ఇవ్వాలన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం: తల్లి, బిడ్డ క్షేమం

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి చెందిన గర్భిణి మంజులకు గురువారం అంబులెన్స్‌లో ప్రసవం కాగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. కుటుంబ సభ్యులు, అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గర్భిణి మంజులకు ప్రసవ నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో పెబ్బేరుకు చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది కేతేపల్లికి చేరుకొని గర్భిణిని జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవ నొప్పులు తీవ్రమయ్యాయి. ఆ సమయంలో ఈఎంటీ మహిమూద్ తన వైద్య నైపుణ్యంతో సురక్షితంగా కాన్పు చేయగా.. ఆడబిడ్డ జన్మించింది. దీంతో ఈఎంటీ మహిమూద్, పైలట్ ఖాజాను 108 ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, వనపర్తి జిల్లా మేనేజర్ మహబూబ్ అభినందించారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచనకు కల్వరాల విద్యార్థులు

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ అభివృద్ధి సూచికలో 193 దేశాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి 139వ స్థానంలో ఉండి వెనుకబడడానికి గల కారణాలు, నివారణ చర్యలు అనే అంశంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ వ్యాసరచనలో శ్రీశ్రావ్య, ఎండీ జువేరి, ఎండీ ఇర్ఫాన్ పాల్గొన్నారని పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ అల్వారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు జితేందర్‌గౌడ్, రాధాకృష్ణ, బక్కన్న, నిరంజన్, గోపాల్ విద్యార్థులను అభినందించారు.

క్రీడల్లో రాణించాలి

ఖిల్లాఘనపురం: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రానించాలని జీసీడీఓ సుబ్బలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని తెలుగు, ఇంగ్లిష్ మీడియం కస్తూర్బాగాంధీ పాఠశాలలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సంగీత అండర్ 14 రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక కావడంతో ఆమె విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు లలిత, ప్రశాంతి, పీఈటీ చిట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



ఉప్పరిపల్లిలో ఆలయ భూములను పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

ఖిల్లాఘనపురం: దేవాలయాల భూములను ఆక్రమించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి తెలిపారు. మండలంలోని ఉప్పరిపల్లిలో బద్రినారాయణ స్వామి ఆలయం పేరున ఉన్న 19 ఎకరాల 20 గుంటల భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు డబ్బాలు ఏర్పాటు చేసుకున్నారని గ్రామస్తులు మహబూబ్‌నగర్ దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గురువారం దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి, ఈఓ రామేశ్వరశర్మ గ్రామానికి వచ్చి దేవాలయ భూముల్లో ఏర్పాటు చేసిన డబ్బాలను పరిశీలించడంతో గ్రామంలో విచారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలిగిస్తామన్నారు. దసరా పండుగ రోజున ఆలయంలోకి భక్తులు వెళ్లకుండా తాళం వేశారని గ్రామస్తులు వారి దృష్టికి తీసుకెళ్లడంతో పూజారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆలయ భూముల వివాదంపై ఇరువర్గాలు గొడవ పడుతుండగా.. ఎస్‌ఐ వెంకటేష్ వారిని ఖిల్లాఘనపురం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. అక్కడికే దేవాదాయ శాఖ అధికారులు వచ్చి మాట్లాడించారు. కొత్తగా ఎవరైనా డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలంటే ముందుగా ఎండోన్మెంట్ కమిషనర్‌తో అనుమతి తీసుకోవాలని సూచించారు.

అమృత్ 2.0 పనులు వేగవంతం



భూమి పూజ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అమృత్ 2.0 పనులు వేగంగా కొనసాగుతున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, మున్సిపల్ కమిషనర్ చికెన్ శశిధర్ అన్నారు. గురువారం పట్టణంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా 1,200 కేఎల్ సామర్థ్యం గల ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, తులసీరాజ్, నల్గొండ శ్రీను, గణేష్, జుబేర్, కిషోర్, కరన్‌లాల్, దామోదర్, మహేష్, అశోక్, సాయి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ నరేందర్

ఆత్మకూర్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ నరేందర్ సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఎస్‌ఐ నరేందర్ సిబ్బందితో కలిసి వాహనదారులు, ప్రయాణికులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల్లో పరిమితికి ప్రయాణికులను, సరుకును తరలించొద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించడంతో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. కార్యక్రమంలో పోలీసులు బాలీశ్వర్‌రెడ్డి, నరేష్‌కుమార్, హరికృష్ణ, రమేష్, పుష్ప, యాదమ్మ పాల్గొన్నారు.

రూ.15 కోట్లతోఅభివృద్ధి పనులు: కమిషనర్



అధికారులతో కలిసి పనులు పరిశీలిస్తున్న నాగరాజ్‌గౌడ్

అమరచింత: పట్టణంలోని అన్ని వార్డుల్లోని మురుగు కాల్వలు, సీసీ రహదారుల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని మున్సిపల్ ఏఈ రామకృష్ణ తెలిపారు. మున్సిపాలిటీలో గురువారం టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్‌తో కలిసి ఆయా వార్డుల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించారు. ఈ సందర్భంగా నాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. టౌన్ హాల్, ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనం, స్టేడియం, వాకింగ్‌ట్రాక్, పార్కుల ఏర్పాటు, కూడళ్ల సుందరీకరణతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం అధికారులకు నివేదికను పంపించామన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్యాం, పోసిరిగారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి పండుగ సాయన్న



పండుగ సాయన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్‌లు

ఖిల్లాఘనపురం: రాజరిక పాలన సాగుతున్న సమయంలో పేదలకు అండగా నిలిచిన మహానుభావుడు పండుగ సాయన్న అని జిల్లా మత్స్యకారుల సంఘం డైరెక్టర్ కృష్ణయ్య, షాపురం గ్రామ సంఘ అధ్యక్షుడు నరేష్ అన్నారు. గ్రామంలో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేసి ఏడాది పూర్తైన సందర్భంగా గురువారం విగ్రహం వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కుంబం లక్ష్మయ్య, తిరుపతయ్య, చిన్నయ్య, కొరిగెల చెన్నయ్య, అంజనేయులు, స్వామి, రమేష్, కె. రమేష్, సుధాకర్, నర్సింహులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న వెంకట్రాములు

వనపర్తి రూరల్: మార్కెట్ ధరలకు అనుగుణంగా భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గోపాల్ అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. సాదాబైనామా ద్వారా గతంలో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే కొత్తపాస్ బుక్కులు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అజయ్, ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, పోలె జగన్, కడియాల మోహన్, ఆంజనేయులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మరో సైబర్ గ్యాంగ్ అరెస్ట్

వనపర్తి: తప్పుడు వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్‌లు, ఫోన్‌పేతో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, జీఎస్టీ, టీడీఎస్ రీఫండ్ల పేరిట ప్రజలను మోసం చేసిన సైబర్ నేరగాళ్ల గ్యాంగ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కృష్ణయ్య గురువారం వెల్లడించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోపాల్‌పేట మండలంలోని పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన కావలి శివయ్య ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీస్ బృందం దర్యాప్తు చేసి మూసాపేట మండలం సూర్తితండాకు చెందిన వడ్డెర నాగరాజు, శివకుమార్, రాజు, కూనిపల్లి తండాకు చెందిన వడ్డెర గోపాల్ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు తేల్చి అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరు ప్రజల నుంచి రూ. 2.35 లక్ష మేర కాజేసినట్లు తేల్చామన్నారు. వారితో ఒక ఇండికా కారు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

రక్త నమూనాల సేకరణ

పాన్‌గల్: మండలంలోని జమ్మాపూర్‌లో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జ్వరపీడిత సర్వే నిర్వహించి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఐడీఎస్‌పీ అధికారి డా.సుమిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. ఇంటి పరిసరాలల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వారానికి ఒక్కసారి నిల్వ నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలన్నారు. అనారోగ్యం సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమనశ్రీ, ఏఎల్‌ఓ టీం సభ్యులు గంధంరాజు, లక్ష్మణ్, సాయన్న, రాంచందర్, మదన్‌గోపాల్, సతీష్, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.